మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

అదనపు ఎస్పిని కలిసిన టిఎన్‌జివో నాయకులు

అదనపు ఎస్పీకి బొకే అందజేస్తున్న నేతలు

సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : టీఎన్జీఎస్ అధ్యక్షులు జ్ఞావీద్ అలీ ఆధ్వర్యంలో సంగారెడ్డిజిల్లా అదనపు ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.రఘునందనరావును బుధవారం టీఎన్జీవోస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు భేటిలో టీఎన్జీఎస్ అధ్యక్షులు జావీద్‌అలీ అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి కోశాధికారి శ్రీనివాస్, సుధామని, పట్టణ కార్యదర్శి యాదవ్ రెడ్డి, రమేష్ షకీల్, శాంతి కుమార్, షరీఫ్, వెంకట్ రెడ్డి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు

ప్రతి మహిళకు చట్టాల గురించి అవగాహన ఉండాలి

జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య

సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : సంగారెడ్డి జిల్లాలోని స్టేట్ బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఎస్ఇటిఐ)లో, జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య శిక్షణ పొందుతున్న టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ విద్యార్థినులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పోక్సో చట్టం, గృహ నిర్బంధం, చట్టం, భార్యాభర్తల మధ్య కలహాలు వంటి అంశాలపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయడం ఎంత ముఖ్యమో చెప్పారు. రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఉచిత న్యాయ సహాయం పొందేందుకు మేము మీ వెన్నంటే ఉంటాము" అని హామీ ఇచ్చారు.మహిళల హక్కులను రక్షి చే వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం డైరెక్టర్ శ్రీ ఎం. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ డా।।అనురాధ

పారదర్శకంగా కేసులు దర్యాప్తు చేయాలి

సిపి అనురాధ

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

బతుకమ్మ, దసరా పండుగలు ఉన్నందున అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీపీ డాక్టర్ బి.అనురాధ సూచించారు. సిద్దిపేట డివిజన్ పోలీసు అధికారులతో సీపీకార్యాలయంలో బుధవారం పెండింగ్ కేసులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.పూర్తి పారదర్శకంగా కేసుల పరిశోధన చేయాలని, సాధ్యమైనంత ఎక్కువగా టెక్నాలజీ బాగా ఉపయోగించుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేసుల పరిశోధనలో ఎలాంటి జాప్యం వహించరాదన్నారు. కేసు నమోదైన వెంటనే పరిశోధన చేసి నిందితులను అరెస్టు చేయాలన్నారు. నిందితులను అరెస్టు చేయడంలో ఎలాంటి జాప్యం చేయొద్దన్నారు. 2024లో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించాలన్నారు. సైబర్ నేరాలు,గంజాయి ఇతర మత్తుపదార్థాల రవాణా, నిల్వలపై ఉక్కుపాదం మోపాలన్నారు. సమావేశంలో ఎసిపి రవీందర్‌రెడ్డి, సీఐలు వాసుదేవరావు,విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీధర్‌గౌడ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలకు రూ. 15 కోట్లు

మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : హుస్నాబాద్ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పన, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం రూ 15 కోట్లు విడుదలైనట్లు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడుదలైన నిధులతో మున్సిపల్ షాపింగ్ కాంప్లేక్స్ (దేవతల బావి) వద్ద రూ 2కోట్లతో అభివృద్ధి, పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద మున్సిపల్ కాంప్లేక్స్ వద్ద రూ 2కోట్లు, పట్టణ ంలో పార్కుకు 2కోట్లు, వరద నీటి డ్రైనేజీ నిర్మాణం కోసం 8కోట్లు, డబుల్‌బెడ్‌రూం కాలనీలో సౌకర్యాల కోసం రూ 1కోటి రూపాయలు ఖర్చు చేయనున్నట్లు వివరించారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

మాట్లాడుతున్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :

పరిసరాల శుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని మాలపల్లి గ్రామంలో సహాస్ స్వచ్ఛత సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లా డుతూ గ్రామంలో చెత్త సేకరణ, చెత్త వేరుచేసే విధానం, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు ఇంట్లలోనే చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ ఇబ్బందికి అందించాలని వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, సేవా సంస్థ కోఆర్డినేటర్ చిన్న, సభ్యులు శశాంక్, సంపత్, వినిత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

సంగారెడ్డి ఆర్డీవోగా గున్నాల రాజేందర్

సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబరు 24 ప్రభాతవార్త :

సంగారెడ్డి ఆర్డీవోగా డివ్యూటీ కలెక్టర్ గున్నాల రాజేందర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇంతకుముందు ఆర్డీవోగా పనిచేసిన రవీందర్ రెడ్డిని బదిలీ చేయటంతో జోగిపేట ఆర్డీవోకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్ప గించారు. నిజామాబాద్ ఎంఈ పిఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను సంగారెడ్డి ఆర్డీవోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీ విద్యాధరి క్షేత్ర మహత్యం అద్భుతం

-జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వర్గల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త): వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్ర మహత్యం గొప్పదని, ఈ పర్వదినాల్లో అమ్మవారిని దర్శించుకోవాలనే సంకల్పం నెరవేరిందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. బుధవారం శ్రీవిద్యాధరి ఆలయాన్ని దర్శించుకొని ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదపండితులు కవితను శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం కాగా, కంచి స్వామి ఆశీస్సులు కంటి పీఠం ఆధ్వర్యంలో చక్కటి నిర్వహణ ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా వేద పండితులు పూజాది కార్యక్రమాలు చేయడం సంతృప్తి కలిగించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వర్గల్ క్షేత్రం ఆశీర్వాదం కాగా, దేశంలోనే ఉన్నత పుణ్య క్షేత్రంగా ఎదగాలని ఆమె అన్నారు. అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులతో ఆలయాన్ని దర్శించిన చిన్నారులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కాగా మొదటగా ఆమెను క్షేత్ర నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ నేత, జాగృతి రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


కవితను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న చంద్రశేఖరశర్మ సిద్ధాంతి

స్థానిక ఎన్నికల నిర్వహణలో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్

రామాయంపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన లేదని, పార్టీ పరంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నరగా ఎందుకు ఎన్నికలు జరపలేదని ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. రామాయంపేటలో బుధవారం ఎంపీ రఘునందన్ రావు విస్తృతంగా పర్యటించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పలు వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి వ్యాపారస్తులతో ఎంపీ రఘునందన్ రావు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపులు చేసిన నేపథ్యంలో వ్యాపారస్తులు విక్రయిస్తున్న వస్తువులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలువురు వినియోగదారులతో మాట్లాడిన ఎంపి జిఎస్‌టి తగ్గింపులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన రేట్లనే వినియోగదారులకు విక్రయించాలని వ్యాపారస్తులకు సూచించారు. పలు షాపుల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ వల్ల కలిగే లాభాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనావేషాలు లెక్క పెడుతుందని ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో రోడ్లు చెడిపోవడం... దెబ్బ తినడం ఫలితంగా ప్రభుత్వంపై వ్యతిరేకత దృష్ట్యా ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం లేదని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తేనే వారికి నిధులు కేటాయించారని, ఇంజనీరింగ్ కళాశాలలు మూసివేస్తేనే ఫీజు రీయంబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేశారని ప్రభుత్వంపై మండిపడ్డారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని, గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు రావలసిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం బీసీలు 46 శాతం ఉన్నట్టు తేల్చారని వారికి 46 రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు 10 శాతం ఎందుకు రిజర్వేషన్‌లోకి మారుస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని,పంచాయతీలలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా సరఫరా చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపు పంచాయతీ కార్యదర్శులకు, పారిశుధ్య కార్మికులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు వాళ్లాస్ మల్లేష్‌గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్, వెలుముల సీద్దరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నె ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షులు నవీన్‌గౌడ్, చంద్రశేఖర్ పట్టణ ఉపాధ్యక్షులు టంగరి లింగం, మార్కు వెంకటేశం, జొన్నల భారత్, ఎస్‌సి మోర్చా పట్టణ అధ్యక్షుడు నిమ్మల స్వామి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్, నాయకులు వెలుముల రమేష్, నవత్ రాజు, నాగరాజు పాల్గొన్నారు.

జిఎస్టీ తగ్గింపు పై వ్యాపారస్తులకు వివరిస్తున్న ఎంపీ రఘునందన్‌రావు

సింగూరు ప్రాజెక్టు దృశ్యం

సింగూరుకు ఆగని వరద ప్రవాహం

-8 గేట్ల ఎత్తి దిగువకు నీరు విడుదల

-ఇన్‌ఫ్లో 69068, ఔట్ ఫ్లో 67531 క్యూసెక్కులు

పుల్‌కల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంలేదు. ఎగువప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి వరదప్రవాహం మరింత పెరుగుతోంది.బుధవారం సాయంత్రం ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 69068 క్యూసెక్కులు,ఔట్‌ఫ్లో 67531 క్యూసెక్కులుగా నమోదైంది. 4,5,14,15 క్రస్ట్ గేట్లను రెండు మీటర్లు, 3,8,9,10 గేట్లను మీటర్ను ఎత్తు ఎత్తి 65294 క్యూసెక్కుల నీటిని దిగువకు పంపుతున్నారు. జల విద్యుత్ ఉత్పత్తి గేట్లగుండా 1577 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 120 క్యూసెక్కులు, హెచ్ఎండబ్ల్యుఎస్‌కు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసెక్కులు ఆవిరి అవుతుండగా మొతం ఔట్ ఫ్లో 67531 క్యూసెక్కులుగా నమోదయింది. బుధవారం సాయంత్రం వరకు ప్రాజెక్టులో 520.535 మీటర్లకు 16.673 టీఎంసిల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు రికార్డులు దృవీకరిస్తున్నాయి.

దుర్గభవాని అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :

కంగ్టి మండలం దేగుల్‌వాడి, ఎక్కెమురి గ్రామాలలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాభవాని మాతను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారితోపాటు మాజీ సర్పంచ్లు కృష్ణా ముదిరాజ్, బాలాజీ పటేల్,మాజీ ఎంపీటీసీ గోవింద్ రెడ్డి, నాయకులు సంగారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, మారుతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్ చెరులో రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : మరోమారు రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్‌చెరు కేంద్రంగా నిలవబోతోంది. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను పటాన్ చెరు కేంద్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్ చెరు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు.పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి సన్మానం

బెజ్జంకి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో బుధవారం శతాధిక వృద్ధురాలికి కుటుంబ సభ్యులు సన్మానం చేసి ఆ వృద్ధురాలిపై ప్రేమను చాటుకున్నారు. సాయమ్మకు 50 మంది మనుయులు, ముని మనుమడు, 30 మంది మనవరాళ్లు ఉన్నారు. వారంతా కలిసి సాయమ్మను శాలువాతో సన్మానించారు.

నారాయణ్‌ఖేడ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ పరితోష్ పంకజ్

సరిహద్దు ప్రాంతంలో నిఘా పకడ్బందీగా చేయాలి

సంగారెడ్డి ఎస్పి పరితోష్ పంకజ్

నారాయణఖేడ్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : వార్షిక తనిఖీలలో భాగంగా నారాయణఖేడ్ పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీతో కలిసి మొక్కను నాటారు. పరిసరాల శుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్,సీజ్‌చేసిన క్రైమ్ వెహికిల్స్‌ను, రికార్డ్‌లను తనిఖీ చేస్తూ,అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేస్తూ భాదితులకు అండగా నిలవాలన్నారు. ఇన్వెస్టిగేషన్‌లో సందేహాలుంటే.. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్‌హెచ్ఓలకు సూచనలు చేశారు. స్టేషన్ పరిదిలోగల కేడి, సస్పెక్ట్, రౌడీషీటర్‌లను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్స్‌గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. తనిఖీలలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సిసి విజయ్‌పవార్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

రాష్ట్ర స్థాయికి ఎంపికైన కబడ్డీ జట్టుతో వంటేరు ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త): ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే 35వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టును ఎంపిక చేశారు. మండల పరిధిలోని ఎర్రవల్లిలో వారం రోజులుగా జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇవ్వగా మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై ఎంపికైన కబడ్డీ క్రీడాకారులను అభినందించారు. ఎంపిక కాని క్రీడాకారులు నిరుత్సాహపడకుండా భవిష్యత్తులో పోటీలకు సిద్ధం కావాలని సూచించారు. సిద్దిపేట జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుంచి పోటు సంపాదించాలని అన్నారు. వారం రోజులుగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు భోజనం, అల్పాహారం తన సొంత ఖర్చుతో అందజేసిన కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి కుంట సత్యం, కోచ్‌లుగా వ్యవహరించిన నరేంద్రబాబు, మహేష్‌లను ప్రతాప్‌రెడ్డి అభినందించారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్‌రాజ్ పండరి క్రీడా దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్, నారన్నగారి రాం మోహన్‌రెడ్డి, చింతకాయల స్వామి, కుంట బాలచంద్రం, రాములు, గీసు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ కనకయ్య, కృష్ణ, పాండు, రాజేందర్‌రెడ్డి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణదేవిగా శ్రీ విద్యాధరి అమ్మవారు

వర్గల్, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త):

విద్యాధరి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం అన్నపూర్ణదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయ వరం చంద్ర శేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీవిద్యాధరి అమ్మవారికి విశేషాభిషేకం, గణపతిపూజ, సుప్రభాతం, గిరిప్రదక్షణం, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూపచార పూజ, రాజోప చార పూజలు, చండీ హోమం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండపంలో నిర్వహి చిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

మద్యం తాగి వాహనాలు నడిపినవారికి జరిమానా

గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త): మద్యం తాగి వాహనాలు నడిపిన 23 మందికి రూ.35వేల జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా గజ్వేల్‌లోని పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందని, ఇందులో 23 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్టు రాగా వారిని బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 23 మందికి రూ.35వేల జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

గంజాయి మొక్క పెంచిన వ్యక్తిపై కేసు నమోదు

నారాయణఖేడ్/కల్హేర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి చిన్న నేమిల మల్లేశం (25) ఇంటి కాంపౌండ్‌వాల్ లోపల ఎవరూ గుర్తు పట్టకుండా గంజాయి మొక్కను పెంచుతున్నాడు. ఇది తెలిసిన ఎస్సై సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయగా ఒక గంజాయి మొక్క దొరికింది. వెంటనే దానిని సీజ్ చేసి చేయడం జరిగింది. విషయం తెలిసిన సిఐ వెంకటరెడ్డి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించినారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచితే కేసు నమోదు చేసి జైల్‌కు పంపించడం జరుగుతుందన్నారు.

గంజాయి మొక్కను పరిశీలిస్తున్న పోలీసులు

వ్యర్థ జలాలను విడుదల చేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలంటూ

దోమడుగు గ్రామస్థుల ఆందోళన

గుమ్మడిదల సెప్టెంబరు 24 ప్రభాతవార్త :

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో దోమడుగు వార్డులోగల నల్లకుంట పారిశ్రామిక వ్యర్థ జలాలతో నిండిపోయింది. పైభాగంలో ఉన్న పరిశ్రమల నుంచి శుద్ధి చేయని కాలుష్య వ్యర్థ జలాల వర్షానికి అదునుగా భావించి హెట్రో పరిశ్రమ నేరుగా పారిశ్రామిక వ్యర్థ జలాలు వదిలిపెట్టడంతో కింది భాగంలో ఉన్న పంటలు నాశనమై రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని దోమడుగులో బుధవారం చెరువు కట్టపై దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చినుకు మాటున కాలుష్య వ్యర్థ జలాల విడుదల దోమడుగు గ్రామస్తుల బతుకులను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. కాలుష్య వ్యర్థ జలాలతో కుంటకింది భాగం దోమడుగులో పారిశ్రామిక వ్యర్థ జలాల బీభత్సం రైతుల బతుకు ఆగం ప్రస్తుతం పూర్తిగా కాలుష్యంతో నిండిపోయిన నల్లకుంటనుండి అలుగు పారి కింది భాగంలో ఉన్న ఉప్పరి దోమడుగు రాజనాల చెరువు కూడా కాలుష్యంతో పూర్తిగా నిండిపోయే అవకాశం ఉందని విచ్చలవిడిగా పారిశ్రామిక వ్యర్థ జలాలు వదులుతున్న పరిశ్రమలపై అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకొని భావితరాల భవిష్యత్తు కాపాడే విధంగా చూడాలని కోరారు. నల్లకుంటలో నిండిన కాలుష్య వ్యర్థ జలాలను శుద్ధి చేసేవరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని పర్యావరణ ప్రేమికుడు జ్ఞానేశ్వర్ దోమడుగు గ్రామస్తులతో కలిసి కట్టపై కూర్చొని దీక్షకు పూనుకోవడం జరిగింది. బొంతపల్లి, దోమడుగు, గుమ్మడిదల, పారిశ్రామికవాడలో భూగర్భ జలాలను కాలుష్య చేస్తున్న కంపెనీలపై కఠిన చర్యలు చేపట్టే విధం

నేడు హైదరాబాద్‌కు "షహీది శతాబ్ది కీర్తన్ యాత్ర "

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న గురుచరణ్‌సింగ్ బగ్గా, మన్‌జీత్‌సింగ్‌పాలా, హర్‌బన్స్‌సింగ్, ఇందర్ సింగ్ తదితరులు

హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:

గురు తేజ్ బహదూర్ సాహిబ్ 350 వ షహీది శతాబ్ది కీర్తన్ యాత్ర అస్సాం దుబ్రి సాహిబ్ గురుద్వారాలో ప్రారంభమై హైదరాబాద్ లో ఈ నెల 25 న అడుగుపెడుతున్న సందర్భంగా ఘట్కేసర్ వద్ద భారీగా స్వాగత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కమిటీ ఆఫ్ గురుద్వార సాహెబన్ కమిటీ చైర్మన్ గురుచరణ్ సింగ్ బగ్గా తెలిపారు. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురు తేజ్ బహదూర్ సాహిబ్ హిందూ ధర్మ ప్రాశస్త్యాన్ని చాటుతూ బలిదానం జరిగి 350 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. సిక్కు సోదరులు పెద్ద ఎత్తున ఈ యాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా యాత్రకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మన్ జీత్ సింగ్ పాలా, హర్ బన్స్ సింగ్, ప్రీతం సింగ్, ఇందర్ సింగ్, బల్ దేవ్ సింగ్ బగ్గా, చేతన్ సింగ్, జగ్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నందిపాటి సుబ్బారావుకు అరుదైన గౌరవం

ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో చోటు

హైదరాబాద్, సెప్టెంబరు 24,ప్రభాతవార్త:

హైదరాబాద్‌కు చెందిన భూగర్భ శాస్త్రవేత్త నందిపాటి సుబ్బారావుకు అరుదైన గౌరవం లభించింది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ ఎల్సీవియర్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రపంచంలోని టాప్ 2శాతం శాస్త్రవేత్తల జాబితా-2025లో ఆచార్య సుబ్బారావుకు చోటు లభించింది. ఇటీవలే ఈ జాబితా విడుదల కాగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్ష మంది శాస్త్రవేత్తల్లో సుబ్బారావుకు 3105వ ర్యాంక్ దక్కింది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో చేసిన అత్యంత ప్రభావవంతమైన పరిశోధనలకు గాను ఈ ర్యాంక్‌లు కేటాయిస్తారు. ఆచార్య సుబ్బారావు 2020 నుంచి 2025 వరకు వరుసగా ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ లిస్టులో చోటు దక్కించుకోవడం విశేషం. ఆయన వెలువరించిన 135 పరిశోధన పత్రాలు ప్రముఖ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. వాటిలో 73 జాతీయ, 62 అంతర్జాతీయ జర్నల్స్ ఉన్నాయి.

ఎన్‌సిసి క్యాంపులు విద్యార్థులలో క్రమ-శిక్షణను పెంచుతాయి

- ఎస్ఎంపి యూనివర్సల్ స్కూల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

నార్సింగి మున్సిపాలిటీలోని జనవాడ ఎస్ఎంపి యూనివర్సల్ పాఠశాలలో ఎన్‌సిసి క్యాంప్‌లో ప్రసంగిస్తున్న చైర్మన్ పి.ప్రభాకర్‌రెడ్డి.

నార్సింగి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

ఎన్‌సిసి క్యాంపులు విద్యార్థులలో క్రమశిక్షణను, దేశభక్తిని పెంపొందిస్తాయని ఎస్ఎంపి యూనివర్సల్ స్కూల్ చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని జన్వాడ ఎస్ఎంపి పాఠశాలలో ఎన్‌సిసి పక్షోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 700. మంది విద్యార్థులు లయబద్ధంగా చేసిన ఎన్‌సిసి కవాతు కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఎన్‌సిసిలో చేరిన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, స్వీయ క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సామాజిక సేవా తత్పరత, దేశభక్తి, సమైక్యత, సమాజం పట్ల సేవా భావం పెరుగుతాయని వివరించారు. విద్యతో పాటు విద్యార్థి వ్యక్తిత్వ, మానసిక వికాసానికి ఎస్ఎంపి పాఠశాలలో పెద్దపీఠ వేయడం జరుగుతుందన్నారు. నేటి పోటీ పరీక్షలకు అవసరమైన బోధనలకు ఎస్ఎంపిలో తొలి ప్రాధాన్యత నిస్తూనే విద్యార్థి సర్వతోముఖాభ్యుద్ధి కోసం ఆటలు, పాటలు, జెనరల్ నాలెడ్జ్, సామాజిక అంశాలను కూడా నిష్ణాతులతో చెప్పిస్తున్నామని వివరించారు. చిన్న మొక్కను మాకు అందజేస్తే మహా వృక్షంగా మార్చి సమాజానికి ఇవ్వడం కోసం ఎస్ఎంపి యాజమాన్యం నిరంతరం శ్రమిస్తుందని ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రకళ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్వేతారెడ్డి, ఎండి భవ్యారెడ్డి, సిఇఒ దివ్యారెడ్డి, ఎన్‌సిసి క్యాంప్ చీఫ్ కల్నల్ ఎస్.ఎస్.పాండ్యన్, 700.మంది విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అడ్డుకున్న ఓయు పోలీసులు

నాయక్ శ్రీనును అరెస్టు చేస్తున్న ఒ.యూ పోలీసులు

తార్నాక, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షను రద్దుచేసి రీఎగ్జామినేషన్ నిర్వహించాలని అదేవిధంగా అవకతవకలకు పాల్పడిన వారిని శిక్షించే విధంగా జ్యూడిషల్ కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లక్ష మంది నిరుద్యోగులతో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లైబ్రరీ వద్ద నిరుద్యోగులచే సంతకాలు సేకరిస్తుంటే ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు శ్రీను నాయక్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పార్టీ జెండా లేకుండా సాధారణంగా నిరుద్యోగులచేత సంతకాలు సేకరించడం కూడా ఈ ప్రభుత్వం నేరంగా భావిస్తుందని శ్రీను నాయక్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఓయూ వైస్ ఛాన్సలర్ గారు హిట్లర్ లా ప్రవర్తిస్తున్నారని నిరుద్యోగుల గొంతులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని శ్రీను నాయక్ మండిపడ్డారు.

ఓట్లు దోంగతనానికి నిరసనగా యువత ధర్నా

సైఫాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:

అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న యువత

గడిచిన లోక్‌సభ ఎన్నికల్లో జరిగిన మోసానికి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోదీ గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది యువకులు నల్లబ్యాడ్జిలు ధరించి బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్ర హం ఎదుట ధర్నా నిర్వహించి, నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఎఐసిసి పిలుపు మేరకు ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ (ఎఐకెసి) తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ అబ్దుల్ సామి ఆతేర్ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ధర్నాలో పాల్గొన్న యువత వోట్‌కా చోరో-గద్దె దిగిపో, బిజెపికి హాకావో-దేశ్ కా బచావో అంటూ ప్లకార్డులు పట్టుకుని పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ సామి ఆతేర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లక్షలాది మంది ప్రజల ఓట్లును దోంగతనం చేసిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన ప్రభుత్వం ఓట్ల దోంగతానికి పాల్పడటం సిగ్గు చేటని విమర్శించారు. బీహార్‌తోపాటు ఆనేక రాష్ట్రాలలో బిజెపి లక్షలాది మంది ఓటర్ల ఓట్లును లిస్ట్ నుంచి తొలగించి దోంగతనానికి పాల్పడిందని విమర్శించారు. దీనికి ప్రధాని నరేంద్రమోదీ బాధ్యత వహించి వెంటనే పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వారు గాంధీ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు.



3వ రోజు గాయత్రిదేవి రూపంలో దర్శనమిచ్చిన కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారు



కార్వాన్ గంగపుత్ర సంఘం నట్టీ మండి లో 3వరోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

శ్రీభూలక్ష్మీ దేవీ ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మ వారు.

ఫిల్మ్‌నగర్‌లోని భగత్‌సింగనకాలనీలో ఏర్పాటుచేసిన దుర్గామాతను 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్‌రావు బుధవారం దర్శించున్న దృశ్యం

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ లోని జై మాత దియూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాన్ని ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావుతో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు కలిసి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు,దేవి ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ దేవాలయంలో

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయంలో మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి పూజ, హోమం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు, మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, తీగల కృష్ణారావు, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద పూజలు చేసిన భక్తుల దృశ్యం.

అమ్మలు అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు ఎర్రబెల్లి సతీష్ రావులు

వైభవంగా దేవినవరాత్రి ఉత్సవాలు

నిజాంపేట్ లో..

నిజాంపేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : విజయదశమి మహోత్సవంలో భాగంగా మూడవరోజు ప్రత్యంగిరా దేవి అమ్మవారుగా దుర్గాదేవి కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు బుధవారం ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మలు ప్రత్యంగినీ దేవి హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలుకు ఋణ బాధ నివారణ, ఉద్యోగ లాభము స్థిరాస్తి అభివృద్ధి ప్రాప్తి కలగాలని ఈ యొక్క చక్కనిదైనటువంటి ఆరాధనలో పాల్గొని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి,బొర్రా అశోక్, రాజమోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

తుకారాంగేట్‌లో

అడ్డగుట్ట,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. తుకారాం గేట్‌లోని శ్రీ పహాడి హన్‌మాన్ దేవాలయంలో పాలక మండలి, పహాడీ మాన్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్ (లల్లూ), డెవలప్‌మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్క మధు, నాయకులు ఆదం భరత్, లింగాని శ్రీనివాస్, పి.శ్రీనివాస్ గౌడ్,కైరం కొండ యాదగిరి,దాసరి శ్రీనివాస్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లిలో ...

చిక్కడపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వీధిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, అధ్యక్షుడు కందూరి కృష్ణ, చంద్రమోహన్‌గౌడ్, రాపర్తి రాజ గోపాల్, తమ్మనకృష్ణమూర్తి, మోటె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు కళ్యాణ ఆనందహీరా ధ్యక్షుడు 'ఆత్మబంధు' ఆచార్య డాక్టర్ పులిగద్ద హనుమంతరాయశర్మ పర్యవేక్షణలో వారి శిష్యబృందం సభ్యులు నాగరాజు శర్మ, సాయినాధశర్మ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా బిజెపి రాష్ట్రనేత పి.జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత ఆవుల లోకేష్‌యాదవ్, వి.నాగభూషణం, పాశం లక్ష్మణ్, పాశం రవి, శీలం నాగేశ్, పెండ్యాల చందర్, ఉదయ్‌కుమార్ గుప్తభక్తులు ఉత్సవాల్లో పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బేగంపేట ప్రకాశం నగర్‌లో..

బేగంపేట సెప్టెంబరు 24,ప్రభాతవార్త : బేగంపేట ప్రకాశం నగర్ శ్రీరామలింగేశ్వర దేవస్థానం ప్రాంగణంలోని శ్రీభూ లక్ష్మీదేవి అమ్మ వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అన్నపూర్ణాదేవిగా అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న భక్తులు అమ్మా అన్నపూర్ణాదేవి మమ్ము కాచి కాపాడమ్మా అంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ విరలయ్య, ఆలయ నిర్మాణ దాత విశాల్ సుధామ్‌లు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసారు.భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావిం చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆద్యంత్యం భక్తులను అలరించాయి.ప్రతి రోజు సా యంత్రం వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పా టు చేసినట్లు విశాల్ సుధామ్ తెలియజేసారు.శ్రీ దత్త కూచి పూడి నాట్య కళాక్షేత్రం గురువు పావని మఠం వారి శిష్య బృందంచే నృత్య ప్రదర్శన చేసారు.ఈ నృత్య ప్రదర్శన ఆద్యంతం భక్తులను అలరించింది.

అంబర్‌పేట్ మున్సిపల్‌గ్రౌండ్‌కు హనుమంతరావు పేరు పెట్టాలి : జ్ఞానేశ్వర్ గౌడ్

హైదరాబాద్, సెప్టెంబరు 24,ప్రభాతవార్త:

అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్ ఏర్పాటుకు ఎంతో కృషి చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతారావు పేరు పెట్టాలని అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ గ్రౌండ్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ పి.జ్ఞానేశ్వర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసోసియేషన్ ప్రతినిధుల తో కలిసి మాట్లాడారు. 1979లో పోలీసు విభాగంతో పోరాటం చేసి 10 ఎకరాలు సేకరించి గ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీహెచ్ ఆనాటి కృషి ఇక్కడి గ్రౌండ్లో ఎంతో మంది క్రీడాకారులు శిక్షణ పొంది జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి సహకారంతో వీహెచ్ చేసిన కృషితో ఏర్పాటు అయిన గ్రౌండ్ వీహెచ్ జీహెచ్ఎంసీ గ్రౌండ్ ప్రభుత్వం అధికారికంగా పేరును ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంతో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి ఈ నెల 26న వినితి పత్రం అందించనున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ స్వీమ్మింగ్‌పూల్, బతుకమ్మకుంట పునరుద్ధరణ వంటి అభివృద్ధి పనులను చేసి అంబర్‌పేట్ ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. ఆయన కృషికి గుర్తింపుగా గ్రౌండ్‌కు వీహెచ్ పేరు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు సద్గురు. ధనుంజయ, వై.శంకర్‌రెడ్డి, యాదగిరి, ఆరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్‌గౌడ్, సద్గురు, ధనుంజయ్ తదితరులు

అక్కినేని సినిమాలు వినోదం సందేశం మిళితం

-హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: అక్కినేని నాగేశ్వర రావు నటించిన సినిమాల్లో వినోదం విజ్ఞానం మిళితం గా ఉంటాయి అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై రసమయి సాంస్కృతిక సంస్థ నిర్వాహణలో అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుక జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ పాల్గొని ప్రఖ్యాత సంగీత దర్శకుడు సాలూరి వాసు రావు కు అక్కినేని జీవిత సాఫల్య పురస్కారం తో పాటు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన అక్కినేని ప్రత్యేక అభిమానులు పది మందికి సత్కారం చేసి మాట్లాడారు అక్కినేని అభిమానులను వివిధ ప్రాంతాల్లో వారిని రప్పించి వారిని సత్కరించటం అరుదైన కార్యక్రమం అని రాము ను ప్రశంసించారు సాలూరు వాసు రావు మాట్లాడుతూ అక్కినేని కి సంగీతం పై పూర్తి అవగాహన ఉందని చెప్పారు స్వాగతం పలికిన డాక్టర్ ఏం కె రాము అక్కినేని తమ సంబధం గుర్తు చేసుకున్నారు కవి వి డి రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు సురేఖ వ్యాఖ్యానం సుమధురగా నిర్వహించారు.

శ్రీమహాంకాళి దేవాలయంలో అన్నదానం

అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న కాలేరు వెంకటేష్ దంపతులు

హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: అంబర్‌పేటలోని శ్రీమహాంకాళి అమ్మవారి దేవాలయంలో నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని బుధవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఫ్రెండ్స్ అసోసియేషన్ బాగ్ అంబర్‌పేట ఆధ్వర్యంలో దేవాలయంలో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు, కాలేరు పద్మా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కాలేరు దంపతులు అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని వారు అమ్మవారిని కోరుకోవడం జరిగింది.

డేటింగ్ చేశాడు.. పెళ్లంటే ముఖం చాటేశాడు

ఫిల్మ్‌నగర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

ఏడాది పాటు డేటింగ్ చేసి పెళ్లంటే ముఖం చాటేసిన ఒక యువకుడిని ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. బహదూర్‌పుర ప్రాంతానికి చెందిన వ్యాపారి మమమ్మద్ తలావుద్దీన్ మసి(25)కి ఇన్‌స్టాగ్రామ్‌లో ఈసీఐఎల్‌కు చెందిన ఒక యువతి(20) పరిచయమైంది. దీంతో ఇద్దరి మధ్య స్నేహం పెరిగి అది కాస్త ప్రేమకు దారి తీసింది. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకుంటానన నమ్మించి యువతితో అతను దాదాపు ఏడాదిపాటు ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో ఒక గది అద్దెకు తీసుకొని డేటింగ్ చేశాడు. ఇటీవలి కాలంలో అతను యువతిని దూరం పెట్టాడు. విచారించడంతో మరో యువతితో ప్రేమాయణం సాగిస్తున్నట్లు గుర్తించింది. పెళ్లి ప్రస్తావన తీసుకురావడంతో ముఖం చాటేయడంతోపాటు ఆమెను దూరం పెట్టడం ప్రారంభించాడు. దీంతో తనను పెళ్లి పేరుతో మోసగించాడంటూ యువతి ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు : డా. నాగరాజు

చీరలు పంపిణీ చేస్తున్న నాగరాజు

నిజాంపేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

తెలంగాణ ఆడబిడ్డలు అందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు అని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. అడ్డా వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు పాల్గొన్నారు. అంతకుముందు మహిళలు బతుకమ్మను ఉంచి నృత్యం చేశారు. అనంతరం కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సేవా కార్యక్రమాల్లో భాగంగా భవన నిర్మాణ కార్మికులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఉచితంగా చీరలను, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్డా వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ దాసి నాగరాజును ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షు లు ధూస్సీ రాణి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కమ లాకర్, కిరణ్, రాజు, సందీప్, రామకృష్ణ, అడ్డా వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు హసన్, జగన్, బాలు, రంగనాథ్, మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: శంభీపూర్ క్రిష్ణ

స్థానికులతో మాట్లాడుతున్న శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు కలిశారు. పలు సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఉత్తమ ఆప్తమాలజిస్ట్‌గా డా. సంతోష్ హోనవార్ ఎంపిక

నాంపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : ఆప్థల్మాలజీ కెరీర్‌లో లాంగ్ ఇంపాక్ట్‌లో స్టాన్‌ఫర్డ్ జాబితాలో ఉత్తమ ఆప్థల్మాలజీ పరిశోధకుడుగా డా. సంతోష్ హోనవార్ ఎంపికయ్యారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, ఎల్సివియర్ నిపుణుల ప్యానెల్ విడుదల చేసిన ఈ ప్రతిష్టాత్మక ర్యాంకింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ పరిశోధకుల్లో భారతదేశం నుండి ఎంపికైన హైదరాబాద్‌కు చెందిన ఆల్ ఇండియా ఆప్థల్మాలజికల్ సొసైటీ (ఎఐఓఎస్) గౌరవ కార్యదర్శి, ఆప్థల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ మరియు ఆక్యులర్ అంకాలజీ డైరెక్టర్ డా. సంతోష్ కంటి క్యాన్సర్లలో నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన నేత్రవైద్య నిపుణుడుగా పేరుపొందారు. భారత ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక శాంతిస్వరూప్ భట్నాగర్, అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆప్థల్మాలజీ నుండి జీవితసాఫల్య పురస్కారం తోపాటు మరెన్నో అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎఐఓఎస్ అధ్యక్షుడు డా. పార్థబిస్వాస్ డా. సంతోషను అభినందిస్తూ త్వరలో మరికొంతమంది యువ నేత్రవైద్యులు స్టాన్‌ఫర్డ్ జాబితాలో చోటు సంపాదిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. భారతదేశ నేత్ర వైద్యరంగం ప్రపంచవ్

చేప పిల్లలను వదులున్న ముదిరాజ్‌లు

మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేయాలి

చిన్నకోడూరు,సెప్టెంబరు 24, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ మండిపడ్డారు. చిన్నకోడూరు మండలం బెల్లంకుంటలో బుధవారం చేప పిల్లలు వదిలిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న నేటీ మత్స్యకారులకు సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసిన పాపానపోలేదన్నారు. మత్స్యకారులకు కేటాయించిన బడ్జెట్ ఎటుపోతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మత్స్యకారులకు ఉచిత చేపపిల్లలను పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు పెద్దలుముదిరాజ్, సంఘం సభ్యులు పరకపెల్లి ప్రసాద్, అంబటి కనకయ్య, ఉప్పరబోయిన సంతోష్, జంగిటి అరవింద్, కోరబోయిన బాబు, చెరుకు స్వామి, రొంపల్లి రాజు, రాగిరి చంద్రం, గంటా శ్రీనివాస్, కోరబోయిన సుధాకర్ పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు : ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

కొమురవెల్లి, సెప్టెంబరు 24,ప్రభాతవార్త : అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని ఎస్ఐ రాజు సూచించారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం భక్తులకు, మహిళలకు, యువకులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు,చైన్ స్నాచింగ్ దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆలయం వద్ద ఎవరికి పడితే వారికి రూంలు కిరాయికి ఇచ్చి మోసపోవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలతో పాటు ప్రతి ఒక్కరి భద్రతకు పోలీసు ఎల్లవేళల అందుబాటులో ఉంటారని తెలిపారు.మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా పోలీసు కమిషనరేట్ షీటీమ్ 8712667434కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం ఎఎస్ఐ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతుకు సన్మానం

ఉత్తమ రైతు వరైల రంగయ్యను సత్కరిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామానికి చెందిన వరైల రంగయ్య ఆదర్శ రైతుగా ఎంపిక కావడంతో శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. బోధన్ పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320ఐ ఆధ్వర్యంలో ఆదర్శ ఉత్తమ రైతులను ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఉత్తమ రైతు రంగయ్య మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులను ఎంపిక చేసి సత్కరించడం అభినందనీయమన్నారు. మాజీ సర్పంచ్ సూరగోని రవిగౌడ్ మాట్లాడుతూ గ్రామ రైతును ఆదర్శ రైతుగా ఎంపిక చేసి సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గవర్నర్ అమర్‌నాథ్, సిద్దిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వినోద్‌మోదాని, కార్యదర్శి వీరబత్తిని సత్యనారాయణ, కోశాధికారి చీకోటి చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గేష్ ఆశయాలను కొనసాగిద్దాం : గడిపె మల్లేష్

దుర్గేష్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : సిపిఐ నేత గుంటి పెల్లి దుర్గేష్ ఆశయాలను కొనసాగిద్దామని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో దెర్గేష్ 6వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో పేదలకు అన్యాయం జరుగుతుందని విషయం తెలిసిన వెంటనే దుర్గేష్ వారికి న్యాయం కావాలని ఎర్ర జెండాను చేతపట్టుకుని అధికారులు, నాయకుల వద్దకు వల్లే వాడని, న్యాయం జరగకుంటే ప్రత్యక్ష పోరాటాలు కూడా నిర్వహించి పేదల పక్షాన నిలబడే వాడని గుర్తు చేశారు. ఆయన ఆశయాల సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పద్మ, కుమారస్వామి, మల్లారెడ్డి, ఎల్లయ్యతో పాటు దుర్గేష్ కుటుంబ సభ్యులు లక్ష్మీ,నాగేందర్, అజయ్, శైలజ, శ్యామల, శ్రావణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ : ప్రిన్సిపాల్

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : ప్రపంచ మంతా పూలతో దేవుళ్లను పూజిస్తే, ఆ పూలనే దేవతగా కొలిచే పండగ బతుకమ్మ పండగ అని ప్రిన్సిపాల్ వేముల గణేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీఅపోలో ఒకేషనల్ జూనియర్‌కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు తీసుకొచ్చిన తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి ఆట, పాటలతో అందరిని అలరించారు. అనంతరం బతుకమ్మ నవరాత్రోత్సవాలలో భాగంగా నిర్వహించే ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలలో ఒక్కో రోజు ఒక్కో పేరుతో పిలిచే పేర్లతో పాటు దాని విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకోవడంతో పాటు భావి తరాలకు మన చరిత్రను వివరించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం రాజేంద్ర ప్రసాద్, సమత, మనూష, సుప్రియ, మాధురి, అధ్యాపకేతర బృందం అరుణతో పాటు తదితరులు ఉన్నారు.

తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యతను తెలియజేయాలి

అల్లాదుర్గం సిడిపిఓ పద్మవతి

టేక్మాల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో టేక్మాల్‌లో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. అల్లాదుర్గం సిడిపిఓ పద్మలత హాజరై మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులుకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా స్థూలకాయ నివారణ చెక్కర, నూనె వినియోగంపై అవగాహన చేపట్టామన్నారు. పోషణ మాసం సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. లోపపోషణలో ఉన్న పిల్లలకు సరైన సమతుల్య ఆహారంతో పాటు బాలమృతం ఇస్తే పిల్లలు లోప పోషణనుండి సాధారణ పెరుగుదలలోకి వచ్చి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లుల తోటి ప్రతిజ్ఞ చేయించారు. బాల్య దశ సంరక్షణ శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లపై అవగాహన, స్థానికానికి మద్దతు

టేక్మాల్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది అని తల్లిదండ్రులకు సూచించామన్నారు. పోషణ, సంరక్షణలో పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్యం అని తెలిపారు. చిన్నారులకు పోషక విలువలు గల ఆహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హర్షిత, సూపర్వైజర్లు క్రిష్ణవేణి, శ్రీశైల, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

జగదేవ్‌పూర్, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త): ప్రతిరైతు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి స్వరూప రాణి అన్నారు. జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో పత్తి, వరిపంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణాధికారి వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఏఈఓలు క్రాప్ సర్వేలో నిమగ్నమై ఉన్నారని, సర్వే పూర్తి కాగానే సంబంధిత జాబితాను గ్రామపంచాయతీల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియజేయవచ్చని సూచించారు. క్రాప్ బుకింగ్ చేయని రైతులకు కొనుగోలు ప్రయోజనాలు వర్తించవని అన్నారు. కోత కోసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని చెప్పారు. సాగు వివరాలను నమోదు చేయడాన్ని వేగవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి వసంతరావుకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ సాయిప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన అమెరికా ప్రొఫెసర్ డాక్టర్ సంగ్వాన్ యూన్

విద్యార్థులు, అధ్యాపకులతో డాక్టర్ సంగ్వాన్ యూన్, ప్రతినిధులు

నర్సాపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: అమెరికాలోని బింగ్ హామ్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సంగ్వాన్ యూన్ బుధవారం బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అధ్యాపకులకు పవర్ రింగ్ ద ఫ్యూచర్, ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ ఫర్ నెక్స్ట్ జనరేషన్ డాటా సెంటర్ అనే అంశంపై విశ్లేషణాత్మకమైన సెషన్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా అమెరికా ప్రొఫెసర్ డాక్టర్ సంగ్వాన్ యూన్ మాట్లాడుతూ అమెరికాలోని బింగ్ హామ్ టన్ యూనివర్సిటీతో పరిశోధన సహకార అవకాశాలు మరియు3.5+1.5 ప్రోగ్రాం ద్వారా ఉన్నత విద్య అవకాశాలను క్లుప్తంగా వివరించారు. అయితే అదనంగా బింగ్ హామ్ టన్‌లో మాస్టర్స్ చదవాల్సిన విద్యార్థులతో ఒక్కొక్కరి తో ప్రత్యేకంగా మాట్లాడి మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌దుబే, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ సంజీవరెడ్డి, కళాశాల మేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్ సురేష్ ఏపేల పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ పరుచూరి సతీష్‌చంద్ర, ఆర్ఎన్‌డి డీన్ డాక్టర్ రాజు ఎడ్ల, ఇండస్ట్రియల్ రిలేషన్స్ రవికిరణ్, జపాన్ కే ప్రతీత, కళాశాల వివిధ విభాగ అధిపతులు, హెచ్వోడీస్, డీన్స్, ఫ్యాకల్టీ మెంబర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

రైతులకు అవగాహన సదస్సు

కంగ్టి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని చౌకన్‌పల్లి, జిర్గితాండ గ్రామంలో పత్తి విత్తనాలకు చెందిన నాఫ్ సీడ్స్,జంబో 303 రకం గురించి రైతులకు అవగాహనా కార్యక్రమం చేపట్టారు. నాఫ్‌సీడ్స్‌ను తండాకు చెందిన రైతు మహిపాల్ పత్తి చేనును చూడటం జరిగిందని, కంపిని టీఎస్ఎం, అమ్ముల పృథ్వి తెలిపారు, వారు మాట్లాడు తు ఈ పత్తి విత్తనాలు, సుమారు 150 ఎక్కరాల విత్తనాలు, విత్తామని ఇవి, రసం పీల్చుకొని, పురుగు, రోగాలను, తెగుళ్లకీ తట్టుకుంటాయని, నాసిరకమైన భూములో కూడా దిగుబడి ఇస్తుందని రైతులకు స్వయంగా పొలంలో తీసుకోవెళ్లి చూపెట్టారు.తదనంతరం రైతులకు సన్మానం చేశారు. వారి వెంట ఔషధ దుకాణం రైతు వికాస్ యాజమాన్యం పవన్ పటేల్ వారితో పాటు విత్తనాలు నాటుకున్న చౌకన్ పల్లి, జిర్గి తాండ, మీట్టు నాయక్ తాండ,హట్య నాయక్ తాండ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారుల

అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి

సంగుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం

గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 24(ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ తల్లులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మంచి పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందిస్తే వారి ఎదుగుదల, ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

వెల్దుర్తి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: పేదలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మాసాయిపేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి రూ. 35 వేలు సిఎంఆర్ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో టిపిసిసి కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచయ్య, అంజాగౌడ్,పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : ఎమ్మెల్యే



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబరు 24 ప్రభాతవార్త : ప్రజలకు మంచి నీటి సరఫరాలో అధికారులు నిరక్ష్యం చెయ్యొదని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ అధికారులతో వాటర్, సానిటేషన్, సెక్రికేషన్ గురించి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్షించారు.వాటర్ ప్రాబ్లమ్ మీద గ్రిడ్ వాళ్లతో టాక్స్ 25శాతం మాత్రమే కలెక్ట్ అయిందని ఎమ్మెల్యే గారు అసహనం వ్యక్తం చేస్తూ మార్చిలోపల ఆస్తిపన్ను వసూలు చేయాల్సిందిగా సూచించారు. సంగారెడ్డి పట్టణానికి తాగునీరు 10 ఎంఎల్‌డి అవసరం కాగా 7 ఎంఎల్‌డికి తగ్గకుండా సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల అందోళన విజయవంతం చేయండి

సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 6న రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని భారత్ కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.బుధవారం సంగారెడ్డి లోని స్థానిక టిపిటిఎఫ్ ఆఫీసులో భారత్ కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు కృష్ణ. మల్లయ్య .శ్రీకాంత్ .అనిల్. నరసింహులు. ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

జోగిపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: విద్యార్థులు చిన్నతనం నుంచే సేవాదృక్పదాన్ని అలవర్చుకోవాలని జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ అన్నారు. జాతీయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం చేపట్టారు.ళాశాలలో పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పనులూ ప్రభుత్వమే చేయాలనుకోవటం సరికాదని, విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకుంటే గ్రామాలు బాగుపడతాయని సూచించారు. ఎవరోవచ్చి చేస్తారని ఎదురు చూడకుండా యువత ముందుకువచ్చి సేవచేస్తే చాలామట్టుకు సమస్యలు తొలగిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు డాక్టర్ పండరి, డాక్టర్ శ్రీకాంత్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ ప్రవుల్‌కుమార్, హరిక్రిష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతులకు సన్మానం

రైతులను సన్మానించిన లయన్స్‌క్లబ్ సభ్యులు

జోగిపేట, సెప్టెంబరు 24,ప్రభాతవార్త: జోగిపేట లయన్స్‌క్లబ్ నుంచి ఆదర్శ రైతుగా ఎంపికైన దేవభక్తుని నాగభూషణంను సత్కరించారు. అందోలు మండలం దానంపల్లికి చెందిన ఆయనను ఈ సంవత్సరం జోగిపేట లయన్స్‌క్లబ్ నుంచి ఆదర్శ రైతుగా ఎంపికచేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహోత్సవం కార్యక్రమంలో ఆదర్శ రైతులుగా ఎంపికైనవారిని సన్మానించారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఎలోసిఒఐ ఛైర్మెన్ డాక్టర్ జి.బాబూరావు, డిస్ట్రిక్ గవర్నర్ అమరనాథ్‌రావు, ప్రోగ్రాం ఛైర్మెన్ శివన్నారాయణలు శాలువా, మెమెంటో, ప్రశంసాపత్రాలతో ఆదర్శ రైతులను సన్మానించారు. కాగా జోగిపేట లయన్స్‌క్లబ్ నుంచి ఆదర్శ రైతుగా ఎంపికైన నాగభూషణంను జోగిపేట లయన్స్‌క్లబ్ అధధ్యక్షులు రవిశేఖర్‌రెడ్డి, జి.సంతోష్‌లు అభనందించారు.

పిచ్చిమొక్కలు తొలగించిన రుద్రసేన యువకులు

జోగిపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: జోగిపేటకే ప్రధాన ఆకర్షణ అయిన చారిత్రక కట్టడం క్లాక్‌టవర్ (మధ్యరంగం)పైన పెరిగిన పిచ్చిమొక్కలను జోగిపేటలోని రుద్రసేన యూత్‌సభ్యులు తొలగించారు. క్లాక్‌టవర్ పూర్తి పైభాగంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి పొదల్లాగా తయారవటంతో, వాటిని గుర్తించిన రుద్రసేన యువకులు ఉల్వల అనిల్, మాదారి సాయి, ఆకుల గణేష్, పిట్ల జోగినాథ్ కలిసి తొలగించారు. అంతేకాకుండా క్లాక్‌టవర్ చుట్టూ ఉన్నటువంటి పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్నికూడా వీరు తొలగించారు. వీరి సేవను గుర్తించిన జోగిపేట ధార్మిక సేవాసమితి వారు గురువవారంనాడు ఈ యువకులను సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఆనంద్

బెజ్జంకి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : ఆరోగ్యం పట్ల ప్రత ఒక్కరూ శ్రద్ధ వహించాలని హుస్నాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ. ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ పథకంలో భాగంగా బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో 8 విభాగాలకు చెందిన వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామ ప్రజలు స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో ఉచితంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నార. శరీరంలో ఏ మార్పులు అనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణతేజ, డాక్టర్ సుస్మిత, సూపర్‌వైజర్ విజయ, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరు కావాలి

హుస్నాబాద్ టౌన్,సెప్టెంబరు 24, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈనెల 26వ శుక్రవారం రోజున మెగా పేరెంట్స్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నిర్వహించబోయే ఈ మీటింగ్‌కు కళాశాలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని, ఈ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తు, హాజరు, చదువుత ప్రగతి, పరీక్షల ప్రదర్శన, భవిష్యత్ ప్రణాళికలపై వివరాలు తెలపడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఒకే వేదికపై కలుసుకుని చర్చించడం ద్వారా విద్యా నాణ్యత మరింత పెరుగుతుందన్నారు. నిర్వహించే సమావేశానికి ప్రతీ విద్యార్థి తల్లితండ్రులు హాజరు కావాలని కోరారు.

17 ఏళ్లుగా అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ

-మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం

జగదేవ్‌పూర్, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త): మండలంలోని అలిరాజపేటలోగల ఎస్సివి రోస్ సంస్థలోని అనాథ బాలబాలికలకు మర్కుక్ మాజీ జెడ్‌పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం 17 ఏళ్లుగా బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా నూతన దుస్తులు అందజేస్తుండగా ఈ యేడు కూడా బుధవారం వికాస అనాథ బాలబాలికలకు పండుగ కానుకగా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సివి రోస్ సంస్థ నిర్వాహకులు వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం మాట్లాడుతూ అనాథలైన బాలబాలికలను ఎస్సివి రోస్ సంస్థ చేరదీసి దాతల సహకారంతో వారి భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చడాన్ని అభినందిస్తున్నామన్నారు. అనాథపిల్లలకు సేవచేయడంలో సంతృప్తి కలుగుతుందని తెలిపారు. పిల్లలు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని ఎస్సివి సంస్థకు మంచి పేరు తీసుకురావడంతో పాటు సమాజ సేవకులుగా ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పిల్లలతో పాటు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి రుచికరమైన భోజనాలు అందజేసిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సివి రోస్ సంస్థ డైరెక్టర్ అగ్నెస్, కో-ఆర్డినేటర్ శ్వేత, సయ్యద్, సిస్టర్స్ దీప, స్టెప్పి, శాలి, సహాయరాణి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు దుస్తులు అందజేస్తున్న మంగమ్మ రాంచంద్రం

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : విద్యార్థులు

కాట్రియాల తండాలో నవరాత్రి ఉత్సవాలు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

రామాయంపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

రామాయంపేట మండలం కాట్రియాల తండాలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దసరాపండుగను పురస్కరించుకుని తాండకు చెందిన పలువురుభక్తులు భవానీమాత మాలధరించి తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు. దసరా సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

అన్నపూర్ణాదేవి రూపంలో వనదుర్గాదేవి

కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు

పాపన్నపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

జగజ్జనని వనదుర్గాదేవి క్షేత్రంలో శరన్నవరాత్రు అంగరంగావైభవంగా కొనసాగుతున్నాయి. దేవి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం చంద్రఘంటాదేవి (అన్నపూర్ణామాత)గా భక్తులకు దర్శనమిచ్చింది. చంద్ర ఘంటాదేవి ధైర్యానికి, శక్తికి, తేజస్సుకు ప్రతీకగా భక్తులు భావిస్తారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, దేవస్థానం మాజీ డైరెక్టర్ అంజిరెడ్డి దంపతులు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఏడుపాయల అన్నదానసమితి సభ్యులు చకలం శ్రీనివాస్‌గుప్తా, రామ్‌గుప్తా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్దయెత్తున పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

నేడు వనదుర్గాదేవిగా...

నేడు కూష్మాండ(వనదుర్గా)దేవి రూపంలో ఏడుపాయల వనదుర్గాభవానీ మాత దర్శనమివ్వనున్నారు.

పోచమ్మతల్లిని దర్శించుకున్న కార్పొరేటర్

రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజ కాలనీలో పోచమ్మతల్లి దేవాలయంలో కొనసాగుతున్న శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగమణి, లతాశ్రీ, లక్ష్మి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్‌నగర్‌లో పూజలు అందుకుంటున్న దుర్గాభవాని...

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్‌లో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దుర్గామాతను బుధవారం అన్నపూర్ణాదేవిగా (వివిధ రకాల కూరగాయలతో) అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భరత్‌గౌడ్, సంజయ్, సాత్విక్, వంశీ, ఈశ్వర్, రాజశేఖర్, సత్తిరెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆచార్యలో బతుకమ్మ సంబరాలు

కళాశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థినులు

జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

పట్టణంలోని ఆచార్య డిగ్రీకళాశాల విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో జరుపుకున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థినులు రంగురంగుపూలతో అందంగా అలంకరించుకుని సంప్రదాయ దుస్తులతో బతుకమ్మ పాటలు పాడుతూ నిర్వహించిన వేడుకలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వెంకట్రామిరెడ్డి, శ్రీకాంత్ శెట్కార్ శ్రీనివాస్‌రెడ్డి, స్వాతి తృప్తి, రేణుక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నందుగౌడ్, దత్తు, రమేష్, దీపిక, అధ్యాపకులు నరసింహులు, నికిత, నవీన, సల్మా ఉన్నిసా, కీర్తి, జగదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

భవానీమాత ఆలయంలో అంతర్రాష్ట్ర భజనపోటీలు

జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

దసరా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో భవానీ మాత ఆలయంలో ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23న ప్రారంభమైన అంతర్రాష్ట్ర భజనపోటీలు జోరుగా సాగుతున్నాయి. ఈనెల 30వ తారీఖు వరకు ఈపోటీలు కొనసాగుతాయని ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షులు న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షులు మహేందర్ గోడ్కె, సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, కొత్తకాపు సురేందర్‌రెడ్డి, పొట్పల్లి శివకుమార్ పాటిల్‌లు తెలిపారు. అంతర్రాష్ట్ర పోటీల్లో భాగంగా మొదటిరోజు వికారాబాద్, మహారాష్ట్రలోని ఉద్గీర్ మధ్య పోటీ కొనసాగింది. భజనపోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన భజనమండలికి రూ.50వేలు, 2వబహుమతి రూ.30వేలు, 3వబహుమతి రూ.20వేలు, 4వబహుమతి రూ.15 వేలు, 5వబహుమతి రూ.10వేలను అందచేయనున్నామన్నారు. భజనపోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల భజన మండలి సభ్యులు పాల్గొంటున్నారన్నారు.

దీక్ష విరమణకు పయనమైన దీక్షాపరులు



దీక్షమాల విరమణకు పొరదేవికి బయలెక్కుతున్న దీక్షాపరులు

పుల్‌కల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గిరిజనతండాలకు చెందిన భవానీ మాత సేవాలాల్ మహారాజ్‌లు దీక్షమాల విరమణకు మహారాష్ట్రలోని పౌరాదేవి ఆలయానికి బుధవారం బొమ్మారెడ్డిగూడెం గిరిజనతండాలోని సేవాలాల్ మమారాజ్ ఆలయంలో పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకున్న వాహనాల్లో బయలుదేరారు. కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్‌వి గోవర్ధన్ నాయక్, సుధాకర్, నెహ్రు, దక్షమహారాజ్‌లు దేవిదాస్, రవీందర్‌నాయక్, సురేందర్, గిరిజన సంక్షేమసంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్, రాజేందర్‌నాయక్, గౌతమ్, శివాజీ, రాకేష్, చిరంజీవి, వినీత్, అఖిల్, సంతోష్, శ్రీనివాస్, విజయ్, ఆనంద్, జస్వంత్, ఆకేష్, అరవింద్, రాహుల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో విజయవంతమైన వైద్యశిబిరం

-హాజరైన ఎంపి రఘునందన్‌రావు

వైద్యశిబిరంలో పాల్గొని ప్రసంగిస్తున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

రామాయంపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

రామాయంపేట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం రామాయంపేట పట్టణంలోని హరిజనవాడలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనే దృక్పథంతో ప్రధాని మోడీ అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. పేదవారికి ఉచితంగా వైద్యం అందించడానికి ప్రధానమంత్రి జన్ ఆరోగ్యయోజన పథకాన్ని అలాగే ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ద్వారా నిరుపేద ప్రజలకు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచితంగా వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రైమరీ ఆరోగ్య సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దేశంలోని ప్రతి పౌరుడికి ఉచితంగా వైద్యం అందించాలనేదే ప్రధానమంత్రి మోడీ సంకల్పం అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్‌రెడ్డి, మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్, వెలుముల సిద్దరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నె ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, చంద్రశేఖర్ పట్టణ ఉపాధ్యక్షులు టంకరి లింగం, మర్కు వెంకటేశం, జొన్నల భారత్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు నిమ్మల స్వామి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్, సీనియర్ నాయకులు వెలుముల రమేష్, నవాత్ రాజు, నాగరాజు, కటిక కార్తీక్, బాసం అనిల్ కుమార్, నరేష్‌యాదవ్, నాంపల్లి, కన్నయ్య, బండి గిరి, సంతోష్, శ్రీకాంత్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఉచిత వైద్యశిబిరంలో రామయంపేట, డి.ధర్మారంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కూడా పాల్గొని రోగులకు సేవలు అందించారు. అవసరమైన వారందరికీ ఉచితంగా మందులను పంపిణీచేశారు.

ఆర్టీసి ఉద్యోగులకు అవార్డుల ప్రదానం

ప్రశంసాపత్రాలు అందచేస్తున్న సిఐ శివలింగం, డిఎం టి.స్వామి

జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

ప్రజారవాణాలో ఆర్టీసి ఉద్యోగుల సేవలు ఎనలేనివని పట్టణ సిఐ శివలింగం అన్నారు. బుధవారం తెలంగాణరాష్ట్ర రోడ్డురవాణాసంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసిడిపోలో ఉద్యోగులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ సిఐ శివలింగం ముఖ్య అతిథిగా హాజరై జహీరాబాద్ ఆర్టీసిడిపో మేనేజర్ టి.స్వామితో కలిసి ఉద్యోగులకు ప్రశాంసాపత్రాలను అందచేశారు. ఈసందర్భంగా సిఐ శివలింగం మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసిబస్సుల్లోనే ప్రయాణించాలన్నారు. డ్రైవర్లు మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదన్నారు. డిపో మేనేజర్ టి.స్వామి మాట్లాడుతూ ఉద్యోగుల ప్రతిభను వెలికి తీసేందుకే అవార్డులను అందచేశామన్నారు. ఉత్తమ కండెక్టర్‌గాఎం.శివకుమార్, బిబి, అశ్వక్, డ్రైవర్ విభాగంలో బి.మల్లేష్, ఎండి.ఫయాజ్, ఎన్ఆర్‌పిరెడ్డి, మెకానిక్ విభాగంలో శ్రవణ్‌కుమార్, ఐఎస్‌రెడ్డిలు నిలిచి సిఐ, మేనేజర్‌ల చేతులమీదుగా సన్మానం అందుకుని ప్రశంసాపత్రాలు, నగదును అందుకున్నారు.

బిఆర్ఎస్ నాయక్కులవే
కక్షపూరిత రాజకీయాలు

-నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ నాయకులే కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వారి ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా వ్యవహరించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెద్దశంకరంపేట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కుల మంజూరును తాను ఒక్కటి కూడా ఆపిందిలేదనే విషయం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. గతప్రభుత్వ హయాంలోనే మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందకుండా అడ్డుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని లబ్ధిదారులకు ఇప్పించేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి చెక్కుల మంజూరులో ఎలాంటి పక్షపాతం లేకుండా కాంగ్రెస్ హయాంలోనే అందరికీ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ఈవిషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, వారే సరైన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

వ్యవసాయ పరికరాలకు దరఖాస్తులు

-నర్సాపూర్ ఎడిఎ సంధ్యారాణి

నర్సాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

రైతులు రాయితీపై వ్యవసాయపరికరాలను పొందటానికి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని, ఈమేరకు రైతులందరూ దరఖాస్తులు చేసుకోవాలని నర్సాపూర్ వ్యవసాయశాఖ ఎడిఎ సంధ్యారాణి అన్నారు. బుధవారం ఆమె మండల వ్యవసాయ అధికారి దీపికతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయశాఖ 2025-25 ఆర్థిక సంవత్సరానికిగాను రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించేందుకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించిందన్నారు. ఈమేరకు నర్సాపూర్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని నర్సాపూర్, శివంపేట్, మనోహరాబాద్, తూప్రాన్ మండలాల రైతులు అవసరమున్న వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి భూమిపట్టా పాస్ పుస్తకాలు కలిగిన ఎస్సీ, ఎస్టీ, జనరల్ రైతులు అర్హులన్నారు. రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 29వరకు ఆఖరు తేదిగా నిర్ణయించామని తెలిపారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎడిఎ సంధ్యారాణి తెలిపారు. పూర్తి వివరాలకు మండల వ్యవసాయ అధికారులనుగాని వ్యవసాయ విస్తరణ అధికారులనుగాని సంప్రతించాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతి

పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతివత్రం అందచేస్తున్న ఎఐటియుసి నభ్యులు

రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

గ్రీన్ చానల్ ద్వారా ప్రతిమాసం ఒకటో తారీఖున వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ సృజనకు వినతివత్రం అందచేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కోశాధికారి ఆంజనేయులు, డిప్యూటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వడ్డే అంజయ్య, పద్మ, మంగీలాల్, రాజగోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సింగూరు ప్రాజెక్టు వద్ద స్వచ్ఛభారత్

-పాల్గొన్న జిఆర్ఎంబి చైర్మన్

స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న జిఆర్ఎంబి చైర్మన్ పాండ్యా

పుల్‌కల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

సింగూరు ప్రాజెక్టును గోవారి నది యాజమాన్య సంస్థ (జిఆర్ఎంబి) చైర్మన్ బిపి పాండ్య బుధవారం సందర్శించి స్వచ్ఛభారత్ కార్యాక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంచేశారు. ఈసందర్భంగా ప్రాజెక్టు పవర్ బోర్డు సభ్యులు ఆర్ఎం రంగరాజన్‌తో కలిసి ఇంజనీర్లతో చర్చించి రాష్ట్ర డ్యాం సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రాజెక్టు గేట్లు, ఆనకట్టను జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. ఎగువ ప్రాంతాలైన కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహానికి ప్రాజెక్టు 7గేట్లు ఎత్తడంతో వరదజలాలు దిగువకు విడుదలవుతున్న నీటి ఉధృతిని వీక్షించారు. ప్రాజెక్టులోకి వస్తున్న నీటి వివరాలను, విడుదల చేస్తున్న నీటి వివరాలను, ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం తదితర వివరాలను ఈఈ భీమ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుకు ఎడమవైపున అంతర్భాగంలో ఆనకట్ట రివిట్మెంట్ కుంగినప్రాంతాన్ని పరిశీలించారు. ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉండటంతో స్థానిక ఇంజనీర్లు ముందస్తు జాగ్రత్తగా కందర చిప్స్, ఇసుకబస్తాలను పేర్చడంతో పాటు తదితర భద్రతాచర్యలు తీసుకోవడం పట్ల ఇంజనీర్లను అభినందించారు. ప్రాజెక్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఇంజనీర్లు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్ఈ పోచమల్లు, ఈఈ భీమ్ డిఈఈ నాగరాజు, ఎఈఈలు మహిపాల్‌రెడ్డి, శాలిని, స్టాలిన్, సిబ్బంది మన్నె నారాయణ, రమేష్ పాల్గొన్నారు.

సింగూరు నుంచి 70వేల క్యూసెక్కుల విడుదల

చౌటకూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

సింగూరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టునుంచి 70వేలక్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నందున దిగువప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్‌నఅనుదీప్ సూచించారు. ప్రాజెక్టు దిగువగ్రామాలైన శివంపేట, వెండికోల్, లింగంపల్లి, కొర్పోల్, సరాఫ్‌పల్లి, చౌటకూరు గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎవ్వరూ నదిలోకి వెళ్లకూడదని సూచించారు.

పెట్రోల్ బంకును తనిఖీ చేసిన అధికారులు

-అధికారుల తీరుపై వాహనచోదకుల ఆగ్రహం

గవ్వలపల్లిలోని హెచ్‌పి పెట్రోల్ బంకులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

మండల పరిధి గవ్వలపల్లిలో ఉన్న హెచ్‌పి పెట్రోల్‌బంకును జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి నిత్యానందగౌడ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బంకులోని పెట్రోల్, డీజిల్‌ను పరిశీలించి, నమూనాలను సేకరించారు. పెట్రోల్ పంపులో ఎలాంటి కల్తీ జరగలేదన్నారు. వినియోగదారులు పెట్రోల్, డీజిల్‌ను పోసుకున్నప్పుడు బంకువద్దనే చూసుకోవాలన్నారు. అనుమానం వచ్చిన వెంటనే సీసాల్లో పట్టి చూసుకోవాలన్నారు. బయటకు వెళ్లి వాహనాల్లో కల్తీ పెట్రోల్ పోశారు అంటే బంకు నిర్వాహకులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. బంకులో ఉండాల్సిన బాత్రూంలు, వాహనాలకు ఉచితంగా నింపే గాలి మోటర్ పనిచేయకపోవడం పట్ల బంకు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో ఏర్పాటు చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పెట్రోల్ బంకుల్లో కల్తీ పెట్రోల్, డీజిల్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనవెంట జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు అబ్దుల్ నిషాన్, నాగరాజులు ఉన్నారు.

అధికారుల తీరుపై వాహనచోదకుల ఆగ్రహం...

వారం రోజుల్లో రెండు సార్లు వాహనాల్లో పెట్రోల్ డీజిల్ పోసుకుంటే నీళ్లు వచ్చాయని బంకు నిర్వాహకులకు చూపించామని, వారు కూడా బాగు చేయిస్తామని చెప్పారని, అధికారులు పెట్రోల్ బంకులో ఎలాంటి పొరపాట్లు లేవని చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి నీళ్లు వస్తే రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు.

నిరుపేద వివాహానికి ఆర్థిక సహాయం

రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

నిరుపేద వివాహానికి సురక్ష సేవాసంఘం ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ సౌజన్యంతో కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మల్లమ్మ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని సురక్ష సేవాసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపి శంకర్‌యాదవ్‌ను సంప్రతించగా ముత్తూట్ సిఎస్ఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ సమన్వయంతో ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ సహకారంతో 15వేల రూపాయలచెక్కును మంజూరు చేయగా కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి చెక్కును నిరుపేద మల్లమ్మకు బుధవారం అందచేశారు. కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీకాంత్, ఎగ్జిక్యూటివ్ దిలీప్, సంగారెడ్డి జిల్లా సురక్ష సేవా సంఘం ఇంచార్జి హారతి, బిఆర్ఎస్ నాయకులు శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆపత్కాలంలో ఆపన్నహస్తం సిఎంఆర్ఎఫ్

-19మందికి రూ.10లక్షల53వేల5వందల చెక్కులు

జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

ఆపత్కాలంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఆపన్నహస్తంగా పనిచేస్తాయని తెలంగాణ సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గిరిధర్‌రెడ్డి నివాసగృహంలో నియోజకవర్గానికి చెందిన 19మందికి రూ.10లక్షల53వేల5వందల చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ రామలింగారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వి.రాములు, డిసిసి ఉపాధ్యక్షులు ముల్తాని, మైనార్టీసెల్ అసెంబ్లీ అధ్యక్షులు జమిలాలోద్దిన్, నాయకులు భీమయ్య, నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, మల్లికార్జున్, నర్సింహులు, ఇమామ్‌పటేల్, హన్మంత్‌రెడ్డి, బర్కత్ పాల్గొన్నారు.

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

-ఫ్రెషర్స్‌డేలో సిఐ రేణుకరెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఐ రేణుకరెడ్డి

అల్లాదుర్గం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సిఐ రేణుకరెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ప్రథమసంవత్సరంలో విద్యను అందుకునేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులకు స్వాగతంపలికే ఫ్రెషర్స్ దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, మాజీజడ్పిటిసిసభ్యులు మమతాబ్రహ్మం, మాజీ సర్పంచ్ రాణినర్సింలు, అమ్మ ఆదర్శ్‌కమిటీ చైర్మన్ పవిత్రనాగరాజు, కళాశాల అధ్యాపకులు తుకారం, రవికుమార్, రవీందర్, శ్యామ్‌రావు, నర్సింహారెడ్డి, శివకుమార్, స్రవంతి, శంకర్, ప్రవీణ్‌కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల అరెస్ట్ దారుణం

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

నర్సాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అంగన్‌వాడీ మహిళలను అరెస్టుచేయడం దారుణమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ ప్రీప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని, ఆబాధ్యత అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ అయిన వారి సమస్యలు, పెండింగ్ ఏరియర్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వెళ్ళనీయకుండా బుధవారం పోలీసులు అంగన్‌వాడీ మహిళలను అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అంగన్‌వాడీ టీచర్లను మహిళలని కూడా చూడకుండా అరెస్ట్ చేయడమా అని అన్నారు. ఇంతమందిని అరెస్టులు చేసినా చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి కచ్చితంగా అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే నరసాపూర్ తూప్రాన్ చిలిపిచేడు మండలాల్లో అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేశారని కడారి నాగరాజు పేర్కొన్నారు.

వరదకు కొట్టుకువచ్చిన చెట్లను తొలగించాలంటున్న సిపిఎం నాయకులు

ఇరుక్కున్న చెట్లకొమ్మలను చూపిస్తున్న సిపిఎం నాయకులు

వెల్దుర్తి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

ఇటీవల భారీ వర్షాలు కురవడంతో మండలంలోని ఉప్పు లింగాపూర్ వద్దగల బ్రిడ్జిపై నుండి వరదనీరు పోవడంతో బ్రిడ్జి కిందిభాగంలో భారీగా చెట్లకొమ్మలు, చెట్లు అందులో ఇరుక్కుపోయి ఉండడంతో ప్రమాదం పొంచి ఉంటుందని సిపిఎం నాయకులు గౌరీ అన్నారు. బుధవారం అడిగారు బ్రిడ్జివద్ద ప్రయాణికులకు చెత్తాచెదారాలతో ఇబ్బందికరంగా మారిందని అలాగే బ్రిడ్జి పైనున్న చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.

కడ్పల్ అడవిలో చిరుత సంచారం

-జాగ్రత్తగా ఉండాలని సిఐ, ఎస్ఐల సూచన

సిర్గాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

మండలపరిధిలోని కడ్పల్